అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 04 ఏప్రిల్ 2025 పేజీలు : 04

ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1 కోటి 20 లక్షల పనిదినాలు

- రూ.375 కోట్లను వేతనాల రూపంలో చెల్లించేందుకు లక్ష్యం
- ఉపాధి హామీ పనులను జాబ్ కార్డుదారులు విరివిగా ఉపయోగించుకోవాలి
- ప్రెస్ మీట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

2025-26 ఆర్థిక సంవత్సరంలో 120.00 లక్షల పనిదినాలు కల్పించి 375.00 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో చెల్లించడానికి లక్ష్యంగా నిర్దేశించుకున్నామని కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 2024-25వ ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సాధించిన ప్రగతి మరియు 202526వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2025-26 మొదటి త్రైమాసికములో భాగంగా ఏప్రిల్ నెలకు 24.62 లక్షల పనిదినాలు, మే నెలకు 32.59 లక్షలు, జూన్ నెలకు 10.79 లక్షల పనిదినాలు కలిపి మొత్తం 68.00 లక్షల పనిదినాలు పూర్తి చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. అలాగే 8,000 ఎకరాలలో పండ్లతోటల పెంపకము చేపట్టనున్నామన్నారు. ఉపాధి హామీ కింద పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీలకు అవసరమైన నీడ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, మజ్జిగ అందించడం, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి ఉపాధి హామీ, ఎమ్ఐడిహెచ్ (ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్) పథకాలు ఉన్నాయని, దాని కింద 1,500 హెక్టార్లలో ఉద్యాన పంటలను క్రాప్ సబ్సిడీ, ప్లాంట్ మెటీరియల్ ఇస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరం లక్ష్యాలు, కార్యాచరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 646 పశువుల నీటితొట్టెల నిర్మాణాలు, 31 చెరువుల పునరుద్ధరణ పనులు, 9 వేల ఫారం పాండ్స్ నిర్మాణాలు, 93 కిలోమీటర్లమేర సప్లై, ఫీడర్ చానల్‌లో పూడికతీత పనులు, సగటువేతనంలను "పంచ ప్రాధాన్యతలు" గా నిర్దేశించుకొని రాబోవు మూడు మాసాలకు ప్రణాళికలు సిద్ధంచేశామన్నారు. సగటువేతనం రూ. 307 పొందే విధంగా గ్రూప్ మార్కింగ్ ఇచ్చి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నీటి నిల్వ మరియు భూసార సంరక్షణ పనులను చేపట్టి భూగర్భ జలాలు పెంపొందించేందుకు, రైతులకు సుస్థిర ఆదాయ వనరులను కల్పించుటలో భాగంగా పండ్ల తోటల పెంపకం, ఎకాలికర వనరులలో భాగంగా సిసి రోడ్లు, బిటి రోడ్లు, సిసి డ్రైన్స్, పశువుల తొట్టెలు మొదలకు పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతికి సంబంధించి జిల్లాలో 2.12 లక్షల కుటుంబాలకు 109.25 లక్షల పనిదినాలు కల్పించి, 287.01 కోట్ల రూపాయలను వేతనాల రూపంలో ఉపాధి కూలీలకు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వ, సంరక్షణ పనుల కింద 238 చెరువుల యందు పూడిక తీత పనులు, 575 సేద్యపు నీటి కుంటలు, 1,276 కొండల యందు నీటి నిల్వ కందకాలు, 2,347 డగ్ అవుట్ పాండ్స్, 374 పంట కాలువలలో పూడిక తీత పనులు చేపట్టామన్నారు. మోలిక వసతులకు సంబంధించి 194.57 కిలోమీటర్ల సిసి రోడ్లను 73 కోట్ల 86 లక్షల 18 వేల రూపాయలతో, 10.39 కిలోమీటర్ల బిటి రోడ్లను 4 కోట్ల 85 లక్షల 60 వేల రూపాయలతో, 7.25 కిలోమీటర్ల సిసి డ్రైన్స్ ను మూడు కోట్ల 93 లక్షల 60 వేల రూపాయలతో, 1,437 పశువుల షెడ్లను 29 కోట్ల 16 లక్షల 90 వేల రూపాయలతో చేపట్టడం జరిగిందని తెలిపారు. పశువుల షెడ్లకు సంబంధించి రాష్ట్రంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. ఈరోజు, రేపు అనంతపురం జిల్లాలో బలమైన గాలులు, ఉరుములు, మెరుపులు, వర్షం వచ్చే అవకాశం ఉందని వచ్చిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ ప్రెస్ మీట్ లో డ్వామా పిడి సలీమ్ భాష, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

అనధికార లేఔట్లపై కొనసాగుతున్న ప్రక్షాళన

- చైర్మన్ టి.సి. వరుణ్ మరియు వైస్ ఛైర్పర్సన్ శివ్ నారాయణ శర్మ ఆదేశాలతో అనధికార లేఅవుట్ లపై ఉక్కుపాదం - పంచాయతీ కార్యదర్శులతో కలిసి లేఅవుట్ రాళ్లు, కాంపౌండ్ గోడలను తొలగించిన ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్

లే అవుట్‌లో రాళ్ళు తొలగిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

అహుడ ఆదాయానికి గండి కొడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఔట్ లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అహుడా చైర్మెన్ టీసీ వరుణ్ హెచ్చరించారు. అనధికారికంగా వేసిన లే అవుట్లపై విస్తృత చర్యలు తీసుకోవాలన్న వైస్ ఛైర్పర్సన్ శివ్ నారాయణ శర్మ ఆదేశాలతో అహుడ యంత్రాంగం కొరడా ఝుళిపిస్తోంది. మార్చి 7వ తేదీ, మార్చి 22వ తేదీ వరుసగా దాడులు నిర్వహించిన అధికారులు తాజాగా ఏప్రిల్ 2వ తేదీన వైస్ ఛైర్పర్సన్ వారు అనంతపురము మరియు శ్రీ సత్య సాయి జిల్లాల జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీ ల తో ఆన్లైన్ వీడ ియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి పంచాయతీలోని అన్ని భవనములకు పంచాయతీ సెక్రటరీల కు ప్రభుత్వం నిర్దేశించిన అధికారములకు తగినట్టుగా కేవలం ఆన్లైన్ లో మాత్రమే అనుమతులు మంజూరు చేయాలని, అలాగే వారి పరిధిలోని అన్ని అనధికారిక లేఅవుట్ల పై తక్షణమే చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. వైస్ ఛైర్పర్సన్ ఆదేశాలకు అనుగుణంగా నిన్న గురువారం అహుడ సిబ్బంది అనంతపురము తాడిపత్రి రోడ్డులో బుక్కరాయసముద్రం, రెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించారు. బుక్కరాయసముద్రం లోని సర్వేనెంబ ర్ 184 లో 1.40 ఎకరాలు, సర్వేనెంబర్ 252 లో 2 ఎకరా లు, సర్వేనెంబర్ 157, 160 లో 7.50 ఎకరాలలో (వల్లభ బృందావన్ వెంచర్), సర్వేనెంబర్ 253లో రెండు ఎకరాలు, సర్వేనెంబర్ 456 లో 5.10 ఎకరాలు, రెడ్డిపల్లి సర్వే నంబర్ 33లో 2.70 ఎకరాలలో అనధికా రికంగా వేసిన లేఅవుట్ లలో ప్లానింగ్ అధికారి ఇషాక్, జూని యర్ ప్లాని ంగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం పంచాయతీ కార్యదర్శి పెద్ది శ్రీనివాసులు, రెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి సృజన లు తమ సిబ్బందితో కలిసి రాళ్లను తొలగించారు. ఆయా లేఔట్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. నియమ నిబంధనల మేరకు అనుమతులు తీసుకొని పక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. ఈ సందర్భంగా ఆహుడా చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూ.. అనధికార లే అవు ట్ల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు బృందాలు అహుడ పరిధిలోని 13 నియోజకవర్గాల వ్యాప్తంగా పర్య టించి అనధికార లేఔట్లను గుర్తిస్తాయన్నారు. వెంచర్లు వేయదలచిన యజ మానులు తప్పనిసరిగా నిబంధనలకు లోబడి అహుడ అనుమతులు తీసుకోవాలని చైర్మన్ టీసీ వరుణ్ మరియు వైస్ ఛైర్పర్సన్ శివ్ నారాయణ శర్మ స్పష్టం చేశారు.

ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో కక్షలు రేపేందుకే వైఎస్.జగన్ వస్తున్నారా..

- కారు బాంబు..టివి బాంబు..లపై సమాధానం చెప్పి జిల్లాలోకి అడుగు పెట్టాలి
- లింగమయ్య కుటుంబాన్నే కాదు తోపుదుర్తి ప్రకాష్ బాధితులను కూడా జగన్ పరామర్శించాలి
- సూట్ కేస్‌లో దుస్తులు కాస్త ఎక్కువ పెట్టుకుని జిల్లాకు రావాలి
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెల్లడి

అనంతపురంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో

ప్రశాంతంగా ఉన్న అనంతపురం జిల్లాలో కక్షలు రేపేందుకే వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు వస్తున్నారా..? కారుబాంబు, సూట్‌కేసు బాంబులు, ఆయన తండ్రి హయాంలో జరిగిన మరో 40 హత్యలకు సంబంధించి సమాధానం చెప్పిన తర్వాతే జిల్లాలోకి అడుగు పెట్టాలని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత డిమాండ్ చేశారు. దివంగత నేత పరిటాల రవీంద్ర హత్యలో కూడా వైఎస్.జగన్‌కు సంబంధం ఉందని, ఈ విషయంలో సిబిఐ కూడా విచారణ చేసిందని ఆమె ఆరోపించారు. ఈ నెల 8వ తేదిన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో వైసిపి కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వైఎస్ జగన్‌రానున్న నేపథ్యంలో టిడిపి నేత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గురువారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సూట్‌కేసు బాంబు గురించి బాగా తెలుసని ఆయన అప్పట్లో పరిటాల రవిని హత్య చేసేందుకు ప్రయత్నించారన్నారు. కారుబాంబు సంఘటనలో 24 మందిని పొట్టన పెట్టుకున్నారని ఇందులో జర్నలిస్టులు కూడా ఉన్నారని ఆమె గుర్తు చేశారు. తోపుదుర్తి సోదరులు ఎప్పుడు మాట్లాడినా టివి బాంబు గురించి ప్రస్తావిస్తుంటారని, కారుబాంబు, సూట్‌కేసు బాంబుల గురించి మాట్లాడరా అని ఆమె ప్రశ్నించారు. కారుబాంబు సంఘటనలో తోపుదుర్తి సోదరులు జైలుకు కూడా వెళ్లి వచ్చారని ఆమె వెల్లడించారు. వైఎస్.జగన్ జిల్లాకు వచ్చేటప్పుడు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి జిల్లాలోకి రావాలన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో కక్షలు రేపేందుకే జగన్ వస్తున్నారని ఆయనప్రశ్నించారు. మా ప్రాంతం ప్రశాంతంగా ఉందని ఆమె వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో వాస్తవంగా ఏం జరిగింది, అని తెలుసుకోకుండా ప్రకాష్‌రెడ్డి చెప్పిన మాటలు విని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు వస్తున్నారని ఆమె ఆరోపించారు. లింగమయ్యతోపాటు మీరు పరామర్శించాల్సిన వారు చాలా మంది ఉన్నారని, ఆయన వచ్చే టప్పుడు సూట్‌కేసులో కొన్ని జతల దుస్తులు ఎక్కువ పెట్టుకుని రావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా వైఎస్.జగన్‌కు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మాజీ ఎమ్మెల్యే వల్ల నష్టపోయిన వైసిపి నాయకులు చాలా మంది ఉ న్నారని వారిని కూడా పరామర్శిస్తే మంచిదన్నారు. తోపుదుర్తి గ్రామానికి చెందిన మహేశ్వర్‌రెడ్డి అనే యువకున్ని రైలు పట్టాలపై పడుకోబెట్టి చంపారని, ఆ కుటుంబంతోపాటు జి.కొత్తపల్లి మాజీ సర్పంచు మోహన్‌రెడ్డిపై హత్య యత్నం చేశారని, సిద్దం సభలో ఫోటోగ్రాఫర్ కిష్ణపై నిర్దాక్షిణ్యంగా దాడి చేశారని, ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ విషయంలో ఎంతో మందిని మోసం చేసి తోపుదుర్తి సోదరులు భూములు లాక్కున్నారని వారందరినీ కూడా పరామర్శించాలన్నారు. ఎంపిపి ఎన్నికల్లో సుధాకర్ యాదవ్ నిజాయితీగా వ్యవహరిస్తే ఆయనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా అని ప్రశ్నించారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిందని, ఉద్దేశ పూర్వకంగా చేసింది కాదన్నారు. లింగమయ్య చనిపోవడం బాధాకరమని ఇది మా కుటుంబాన్ని ఎంతో బాధించిందన్నారు. పండుగ రోజు చిన్న విషయంలో జరిగిన గొడవ ఆధారంగానే లింగమయ్య చనిపోయారని, ఎమ్మెల్యే పరిటాల సునీత వెల్లడించారు. వాస్తవంగా రామగిరి మండలంలో ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలు లేవని గతంలో ఎప్పుడు కూడా ఇలాంటి సంఘటనలు జరగలేదని ఆమె వెల్లడించారు. పాపిరెడ్డిపల్లిలో మీ పార్టీ నేత చనిపోతే ఇప్పటి వరకు ఎవరైనా పరామర్శించారా..? ఆ కుటుంబంపై ప్రేమ ఉంటే ప్రకాష్‌రెడ్డి ఎందుకు వెళ్లలేదని ఆమె డిమాండ్ చేశారు. రామగిరి ఎంపిపి ఎన్నిక గెలవాలంటే మాకు పెద్ద సమస్య కాదని గత ఎన్నికల్లో మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోటీ చేయవద్దని చెప్పినందుకే వైసిపి ఆ స్థానాలు గెలిచిందని, లేకుంటే ఆరు మండలాల ఎంపిపి స్థానాలను కైవం చేసుకునే వారమన్నారు. రాష్ట్రంలో అన్ని చోట్ల ఎంపిపి స్థానాలను వైసిపి గెలుచుకుందని గొప్పలు చెప్పేమీరు రామగిరిలో పూర్తిస్థాయిలో బలం ఉన్నా ఎందుకు గెలిపించుకోలేదని ఆమె ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరులు మల్లీ గంగుల, సానే కుటుంబాలను ఫ్యాక్షన్ ఊబిలోకి లాగుతున్నారని, ఆ రెండు కుటుంబాలు తోపుదుర్తి బ్రదర్స్ కుట్రలో బలికావద్దని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో కక్షలు లేపాలని చూస్తున్నారని, మద్దెల చెరువు గ్రామానికి చెందిన గంగుల కుటుంబాన్ని, కనుముక్కల సానే కుటుంబాన్ని మద్యలోకి లాగుతున్నారని ఆమె ఆరోపించారు. మా కుటుంబంతోపాటు ఆ రెండు కుటుంబాలు ఫ్యాక్షన్ వల్ల ఎంతో కోల్పోయినట్లు ఆమె వెల్లడించారు. చలిమంట వేసుకుని ఆనందం పొందే వ్యక్తులని, సానే, గంగుల కుటుంబాలు ప్రకాష్‌రెడ్డి సోదరుల కుట్రలో బలికావద్దని విజ్ఞప్తి చేశారు. పరిటాల కుటుంబం మొదటి నుంచి రెడ్డి సామాజిక వర్గంలో సక్యతగాఉందని అయితే రెడ్డి సామాజిక వర్గానికి పరిటాల కుటుంబం వ్యతిరేకమన్నట్లు తోపుదుర్తి సోదరులు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత వ్యాఖ్యానించారు. అనంతపురం రూరల్, పాపం పేట ఇల్లు కూల్చివేతలో తాము 8 కోట్లు తీసుకున్నట్లు నిరూపించాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ఆమె సవాల్ చేశారు. కోర్టు ఉత్తర్వుల ఆధారంగానే ఇళ్ల కూల్చి వేత జరిగిందని, పరిటాల కుటుంబం ఇచ్చే కుటుంబం కానీ, తీసుకునే కుటుంబం కాదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెల్లడించారు.

ఆర్థిక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష

హాజరైన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ఆర్థిక శాఖ అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం అమరావతిలోని సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం 16వ ఆర్థిక సంఘం ఈనెల 14న రాష్ట్రానికి రానుంది. ఆర్థిక సంఘంతో ఈనెల 16న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. 16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించి తగు సాయం చేయాలని కోరనున్నారు. ఈ క్రమంలోనే సన్నాహకంగా ఆర్థిక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

వజ్రకరూరు ఉపాధి పనుల్లో రూ.1.11 కోట్ల నిధుల దుర్వినియోగం..!

-ప్రజా వేదిక కార్యక్రమంలో బయట పెట్టిన సామాజిక తనిఖీ బృందాలు

-రూ.12 లక్షలు రికవరీకు, రూ.1.04 లక్షలు అపరాధ రుసుం వసూళుకు ఆదేశం

వజ్రకరూరులో జరిగిన ఉపాధిహామీ ప్రజా వేదిక

ఉరవకొండ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

వజ్రకరూరు మండలంలో 2023-24లో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో 1,11,71,820 రూపాయలు నిధులను సక్రమంగా ఖర్చు పెట్టకపోవడంతో దుర్వినియోగం అయ్యాయని సామాజిక తనిఖీ బృందాలు తేల్చాయి. వ జ్రకరూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో గురువారం 18వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ అధ్యక్షతన జరుగగా డ్వామా ఏపీడీ సుధాకర్‌రెడ్డి, అంబూడ్స్‌మెన్ శివారెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ పర్వేష్, ఏపీవో లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు. మండలంలో గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8,42,44,864 రూపాయలు విలువైన ఉపాధి హామీ పనులు జరుగగా అందులో కూలీలకు 8,10,19,154 రూపాయలు, మెటీరియల్‌కు 32,25,710 రూపాయలు ఖర్చు పెట్టారు. ఈ పనులపై గతనెల 21వ తేదీ నుండి 31 వరకు సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో తనిఖీ నిర్వహించాయి. గ్రామాల వారిగా జరిగిన పనులు, ఖర్చు పెట్టిన నిధులు, జరిగిన అక్రమాలు, నిధుల దుర్వినియోగం తదితర అంశాలను ప్రజా వేదికలో బయట పెట్టారు. దీంతో ప్రజా వేదికకు హాజరైన అధికారులు మండలంలో 1,11,71,820 రూపాయల నిధులు సక్రమంగా వినియోగించలేదని తేల్చి అందులో 88,01,406 రూపాయలను డ్రాప్ చేసి 12,00,834 రూపాయలను రికవరీకు ఆదేశించి 6,36,982 రూపాయల అక్రమాలు సరిచేసుకోవడానికి అవకాశమిచ్చి కేవలం 1,04,000 రూపాయలు అపరాధ రుసుం వసూళుకు అదేశించారు. భారీ ఎత్తున అక్రమాలు వెలుగు చూసినా అక్రమార్కులపై చర్యలు లేకుండా నామమాత్రంగా రివరీలకు ఆదేశించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సర ప్ంచులు మోనాలిసా కమలమ్మ ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ, గ్రామసభల నిర్వహణలో పారదర్శకతలేదు:

సామాజిక తనిఖీ, గ్రామ సభల నిర్వహణలో పారదర్శకతలేదని గ్రామాల్లో తూతూ మం త్రంగా కూలీలు లేకుండానే తనిఖీలు నిర్వహించారని టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ వాపోయారు. సామాజిక తనిఖీ పకడ్బందీగా నిర్వహించి ఉంటే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చేవని వాపోయారు. ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ఆయన ఈమేరకు నిలదీశారు. రాగులపాడు, కొనకొండ్ల గ్రామాల్లో అక్రమాలు జరిగాయని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాగులపాడు హంద్రీనీవా కాలువ నుండి జిల్లేదారు చెరువుకు నీటిని అందించేందుకు పూడిక తీత పనుల్లోనూ, కొనకొండ్లలో గృహనిర్మాణాలకు బిల్లుల చెల్లింపులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. సామాజిక తనిఖీ గ్రామసభల గురించి అటుంచితే ప్రజా వేదిక గురించి కూడా రెండు మూడు గ్రామాల్లో మినహా మండలమంతా చాటింపే వేయించలేదన్నారు. అధికారులు అక్రమార్కులను కాపాడే యత్నం చేయకుండా కఠిన చర్యలు తీసుకొని కూలీల సొమ్ము దిగమింగిన వారినుండి అణాపైసలతో సహా రికవరీ చేయాలని నూతేటి వెంకటేష్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

అధికారులను నిలదీస్తున్న టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ తదితరులు

పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ ప్రారంభం

- స్పాట్ కేంద్రంలో కూలర్లు, ఫ్యాన్లు, లైట్లు, చల్లని త్రాగునీరు ఏర్పాటు - డ్యూటీ నుండి మినహాయింపు కోసం దరఖాస్తులు వెల్లువ

స్పాట్ వాల్యూయేషన్‌ను పరిశీలిస్తున్న డీఈవో ఎం.ప్రసాద్ బాబు, ఏసి గోవిందునాయక్, డిప్యూటీ క్యాంపు ఆఫీసర్ శ్రీనివాసరావు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి రెగ్యులర్, ఓపెన్‌స్కూల్ ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్ ప్రారంభం అయ్యింది. మార్చి 17వ తేదీ నుండి ఈనెల 1వ తేదీ వరకు పదో తరగతి రెగ్యులర్, ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలు జరిగాయి. మార్చి 3 నుండి 15వ తేదీ వరకు ఓపెన్‌స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయి. పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్‌కు ఒక లక్ష, 80 వేలు జవాబు పత్రాలు వచ్చాయని, ఓపెన్‌స్కూల్ ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్‌కు దాదాపు 14 వేల జవాబు పత్రాలు వచ్చాయని డీఈవో ఎం.ప్రసాద్ బాబు, ఏసి గోవిందునాయక్ తెలిపారు. పదో తరగతి రెగ్యులర్ పరీక్షల స్పాట్ వాల్యూయేషన్‌కు 850 మంది ఏఈ, సీఈలు, 210 మంది స్పెషల్ అసిస్టెంట్లు, ఎనిమిది మందిని ఏసీవోలుగా, అనంతపురం డీవైఈవోను డిప్యూటీ క్యాంపు ఆఫీసర్‌గా నియమించినట్లు తెలిపారు. అలాగే ఓపెన్‌స్కూల్ ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్‌కు 150 మంది ఏఈ, సీఈలు, ముగ్గురిని ఏసీవోలుగా నియమించామన్నారు. ఉత్తర్వులు అందుకున్న ప్రతి ఒక్క ఏఈ, సీఈ, స్పెషల్ అసిస్టెంట్లు గురువారం ఉదయం 8 గంటలకు క్యాంప్ ఆఫీసర్ వద్ద రిపోర్టు చేసుకున్నారు. డిప్యూటీ క్యాంపు ఆఫీసర్‌గా అనంతపురం డీవైఈవో శ్రీనివాసరావును నియమించారు.

డ్యూటీ నుండి మినహాయింపు కోసం దరఖాస్తులు వెల్లువ : స్పాట్ వాల్యూయేషన్ డ్యూటీ నుండి మినహాయింపు కోసం పదుల సంఖ్యలోని టీచర్లు డీఈవోకు దరఖాస్తు చేసుకున్నారు. ఇక కొందరు టీచర్ సంఘాల నాయకులు కూడా వారి గుర్తింపు కోసం డ్యూటీ నుండి మినహాయింపు చేయిస్తామని టీచర్ల నుండి దరఖాస్తులు తీసుకొని వాటిని డీఈవో వద్దకు తీసుకువచ్చి ఒత్తిడి చేయడం గమనార్హం. ఎంత మంది జాయిన్ అయ్యారో, సరిపడ టీచర్లు జాయిన్ అయ్యారో? లేదో? తెలుసుకున్న తర్వాత రెండేళ్ల సర్వీసు ఉన్న టీచర్లు, పీహెచ్, ఆనారోగ్య సమస్యలున్న టీచర్లను ఖచ్చితంగా స్పాట్ డ్యూటీ నుండి మినహాయింపు ఇస్తామని, మొదట ఉత్తర్వులు అందుకున్న ప్రతి ఒక్కరు జాయిన్ అవ్వాలని డీఈవో, ఏసి పలు మార్లు మైకులో చెప్పినప్పటికీ...అక్కడ నుండి టీచర్లు, కొందరు టీచర్ సంఘాల నాయకులు కదలకపోవడం గమనార్హం. విద్యాశాఖకు సహకరించాల్సిన కొందరు సంఘాల నాయకులు వారి గుర్తింపు కోసం డీఈవో, ఏసిపై ఒత్తిడి చేయడాన్ని ఇతర టీచర్లు, విద్యాశాఖ ఉద్యోగులు గమనించి వారి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండేళ్లు సర్వీసు ఉన్న టీచర్లు, పీహెచ్, ఆనారోగ్య సమస్యలున్న టీచర్లను స్పాట్ డ్యూటీ నుండి మినహాయింపు ఇస్తామని డీఈవో, ఏసి తెలిపారు. ఆ విధంగానే సరిపడ టీచర్లను డ్యూటీలో పెట్టుకొని మిగిలిన వారందరినీ రిలీవ్ చేసినట్లు డీఈవో, ఏసి తెలిపారు.

చల్లని త్రాగునీరు ఏర్పాటు :

విద్యాశాఖ, పరీక్షల విభాగం అధికారులు స్పాట్ వాల్యూయేషన్‌కు వచ్చే వందలాది మంది ఏఈ, సీఈ, స్పెషల్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది త్రాగడానికి చల్లని త్రాగునీరు క్యాన్లు ఏర్పాటు చేశారు. అలాగే సరిపడే కూలర్లు, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు తదితర వసతులు ఏర్పాటు చేశారు. ఎండకాలంలో చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయడంలో ఏఈ, సీఈ, స్పెషల్ అసిస్టెంట్లు, ఏసీవోలు హర్షం వ్యక్తం చేశారు.

.స్పాట్ వాల్యూయేషన్‌ను పరిశీలించిన డీఈవో :

స్పాట్ వాల్యూయేషన్‌ను డీఈవో, ఏసి, డిప్యూటీ క్యాంపు ఆఫీసర్లు కలిసి పరిశీలించారు. పేపర్లు దిద్దేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడకూడదని, ఒక సబ్జెక్టు నుండి మరొక సబ్జెక్టులోకి వెళ్లకూడదని, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమయ పాలన పాటించాలని, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని డీఈవో సూచించారు.

స్పాట్ డ్యూటీ మినహాయింపు కోసం డీఈవో వద్ద టీచర్లు

ఐదుగురు గంజాయి విక్రేతల అరెస్ట్

కేసు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి మహేష్

హిందూపురం టౌన్ ఏప్రిల్ 03 ప్రభాతవార్త

హిందూపురం పరిసర ప్రాంతాలలో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు యువకులను హిందూపురం ఒకటో పట్టణ పోలీసులు గురువారం అరెస్టు చేసి వారి వద్ద నుంచి 600 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు కేసుకు సంబంధించి హిందూపురం డిఎస్పి కేవీ మహేష్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు ఈ సందర్భంగా డిఎస్పీ మహేష్ మాట్లాడుతూ హిందూపురం పట్టణానికి చెందిన యువకులు నిత్యం పెనుకొండ దర్గాకు వెళ్లే వారిని ఈక్రమంలో వారికి పెనుగొండలో గంజాయి సేవించే యువకుని తో పరిచయం ఏర్పడింది దీంతో అందరూ కలిసి గంజాయి విక్రయించాలని నిర్ణయించుకుని గంజాయి కొనుగోలు చేసి హిందూపురం పట్టణంలోని గుర్తు తెలియని వ్యక్తులకు గంజాయి విక్రయించేవారు హిందూపురం సమీపంలోని సిరా కొడికొండ హైవే వద్ద ఐదు మంది గంజాయి కలిగి ఉండగా వారిని అదుపులకు తీసుకుని విచారించగా పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయని డీఎస్పీ మహేష్ తెలిపారు ఎవరైనా గంజాయి విక్రయించిన సేవించిన గంజాయి కలిగిఉన్న చట్టపరిధిలో వారిపై చర్యలుతీసుకోవడం జరుగుతుంద ని డిఎస్పీ హెచ్చరించారు యువత గంజాయికి బానిసై మంచి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, కరీం, ఎస్సై శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి నేత్రాలు దానం

హిందూపురం ఏప్రిల్ 03 ప్రభాతవార్త

కన్నులు దానం చేస్తున్న కుటుంబ సభ్యులు

హిందూపురం పట్టణం ముక్కడి పేటకు చెందిన జెవి వెంకటేష్ గురువారం మృతి చెందాడు మృతి చెందిన వెంకటేష్ నేత్రాలను కుటుంబ సభ్యులు బెంగళూరు ఐ బ్యాంకు కు నేత్రాలను దానం చేశారు ఈ సందర్భంగా మృతుడి సోదరులు మాట్లాడుతూ విహెచ్పి నాయకుడు చారు కీర్తి, ప్రసాద్, నాగరాజుల సలహా మేరకు వెంకటేష్ నేత్రాలను దానం చేస్తున్నామని తెలిపారు దానం చేసిన రెండు కళ్ళు మరొకరికి చూపు వస్తుందని ఇలాంటివి ఆదర్శంగా తీసుకుని మరనానంతరం అవయవల దానం చేసేందుకు మరింత మంది ముందుకు రావాలని చారు చేస్తే కోరారు.

పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయండి

హిందూపురం టౌన్ ఏప్రిల్ 03 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

ఈనెల 6వ తేదీ ఆదివారం శ్రీరామనవమి రోజు హిందూపురం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ సుగురు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జరిగే స్వామివారి రథోత్సవం, కళ్యాణోత్సవం, లంకా దహనం కార్యక్రమాలకు అధికారులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, హిందూపురం తాసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం తహసిల్దార్ కార్యాలయం నందు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ రథోత్సవం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తులకు ఇబ్బందులు కలపకుండా పోలీసులు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. శాంతియుత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేపులపర్తి లో పశువుల జాతర జకాతి వేలం పాట

బ్రహ్మసముద్రం, ఏప్రిల్.3 ప్రభాతవార్త

వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని వేపులపర్తి గ్రామము నందు శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే పశు వుల జాతర సందర్భంగా సర్పంచ్ రంగప్ప, ఈఓ పి.ఆర్ ఆర్డి రంగనాయకులు. పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మిల ఆధ్వర్యం లో జకాతి వేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాట యందురంగసముద్రం బొమ్మన్న అత్యధికంగా 32 వేల రూపాయలకు వేలం పాట దక్కించుకున్నాడు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ రంగప్ప. ఈఓపిఆర్డి రంగనాయకులు .పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన సదస్సు

బ్రహ్మసముద్రం,ఏప్రిల్.3. ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందికి ఎంపి డి ఓ నంద కిషోర్ ఆధ్వర్యం లో అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బందికి సూచిస్తూ గ్రామాల యందు ప్రజలు వలసలు పోకుండా పనులు కల్పించి వారు వలసలు పోకుండా అరికట్టాలని .అదేవిధంగా పనులయందు కూలీలను పెంచి పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపిడి ఓ నంద కిషోర్. ఏపిఓ పండరీష్. ఈ సి జయప్రకాష్.టి ఏలు మంజునాథ్ అవినాష్ వేణుగోపాల్ వన్నూర్ స్వామి.ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కేంద్రాలు

గుత్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం నూతనంగా ఆధార్ అప్‌డేట్ కేంద్రాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా మండలంలోని కరటికొండ గ్రామ సచివాలయాలో ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా 5న పెద్దొడ్డి, 8న ఊబిచెర్ల, 9న తురకపల్లి, 10న బేతాపల్లి, 11న జక్కలచెరువు గ్రామ సచివాలయాల్లో ఈ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

వైద్యుల నిర్లక్ష్యంపై నిరసన

హిందూపురం ఏప్రిల్ 03 ప్రభాతవార్త

రోడ్డుపై నిరసన తెలుపుతున్న బంధువులు

మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించడంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ మృతుడి కుటుంబ సభ్యులు గ్రామస్తులు గురువారం సాయంత్రం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా మెయిన్ రోడ్‌లో నిరసనకు దిగారు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన హేమంత్ 29 గ్రామ సమీపంలో ఉన్న పెన్నా నదిలో ఇసుక తోడుతుండగా ప్రమాదవశాత్తు ఇసుక దిబ్బ కూలి మృతి చెందాడు అయితే పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మధ్యాహ్నం 12:00 గంటలకు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు ఇంతవరకు పోస్టుమార్టం నిర్వహించలేదని ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్‌లో ధర్నాకు దిగిన బంధువులు, గ్రామస్తులు. దీంతో హిందూపురం పట్టణంలోని ఆసుపత్రి ఎదురుగా ఉన్న మెయిన్ బజార్లో దాదాపు 40 నిమిషాల పాటు ట్రాఫిక్ జామ్ అయిపోయింది పోలీసులు ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యం కారణంగానే మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించ లేదని బంధువులు గ్రామస్తులు ఆరోపించారు దీంతో ఒకటవ పట్టణ సీఐ రాజగోపాల్ నాయుడు ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని బంధువులకు సర్దిచెప్పి ధర్నాను విరమింపచేశారు.

రెండో రోజు నిరసన తెలిపిన ఏపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటి

ఆర్టీసి డిపో ముందు నిరసన తెలుపుతున్న యూనియన్ నాయకులు

రాయదుర్గం, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఏపిఎస్ఆర్టీసి ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు రెండు రోజుల ఎర్రబ్యాడ్జిల నిరసన కార్యక్రమాల్లో బాగంగా రెండవ రోజు గురువారం డిపో ముందు ఎన్ఎంయూఏ డిపో కార్యదర్శి హెచ్.తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎర్రబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/2019 సర్కులర్‌ను అమలు చేయాలని, అక్రమ సస్పెన్షన్లు అక్రమ రిమూవాల్స్ ఆపాలని, గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని, గ్యారేజీ ఉద్యోగుల ఆపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీఓ ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలని, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని, ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా కొనాలని, 114జీఓలో పొందిన పరిచిన మేరకు నైట్‌అవుట్ అలవెన్సును 150 నుంచి 400వరకు చెల్లింపులు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థపరంగా వేతనాలు చెల్లించాలని, ఆఫీసు సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సహాయ కార్యదర్శి ఎం.సిద్ధేశ్వరులు, దామోదర్, డిపో కార్యదర్శి హెచ్.తిప్పేస్వామి, ప్రెసిడెంట్ జిలాన్, గ్యారేజ్ కార్యదర్శి సతీష్‌కుమార్, దూద్‌పీరా, సిసిఎస్ డెలిగేట్ ఈ.నాగరాజు, యోగేంద్రకుమార్, గ్యారేజ్ ఉద్యోగులు ప్రకాష్, షేక్షావలి, మస్తాన్, నఫీస్, హచ్ఎం రావు, అనిల్, విజయ్‌కుమార్, షబ్బీర్, వన్నూరుస్వామి, గని, వన్నూరుసాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ ఒకటి నుండి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:

తరగతులను ప్రారంభిస్తున్న దృశ్యం.

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీ నుంచి తరగతులు పునఃప్రారంభం జరుగుతున్న విషయం తెలిసిందేనని, అయితే దానిని నూతన విద్యా చట్టంలో భాగంగా ఈ సంవత్సరం నుండి ఏప్రిల్ 1వ తేదీ నుండి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతుల్ని ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రధాన చారున్నఉ డాక్టర్ టి.విజయలక్ష్మి తెలిపారు. అందులో భాగంగా మధ్యాహ్నం భోజనం కూడా విద్యార్థులకు కల్పిస్తున్నారని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుసనతకాలు, బ్యాగులు కూడా అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రస్తుతం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష రాసినటువంటి విద్యార్థులకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు కూడా ఏడవ తేదీ నుండి ప్రారంభించి ఆరోజు నుండే తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

అక్రమ సారా తయారీ స్థావరాలపై సంయుక్త దాడులు

కంబదూరు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త

పట్టుకున్న నాటు సారాను మీడియాకు చూపుతున్న దృశ్యం

సారా స్థావరాలపై దాడులు చేస్తున్న పోలీసులు

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశాల మేరకు కంబదూరు మండల పరిధిలోని రాళ్ల అనంతపురం, నూతిమడుగు, తిప్పేపల్లి గ్రామాల్లోని అక్రమ సారా తయారీ స్థావరాలపై అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గురువారం ఎక్సైజ్ అధికారులు , పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి సంయుక్త దాడులు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .సంయుక్త దాడుల్లో నూతిమడుగు గ్రామానికి చెందిన ఓ మహిళ వద్ద నుంచి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, తిప్పేపల్లిలో నాటు సారా తయారు చేస్తున్న ఓ వ్యక్తి అదుపులోకి తీసుకొని 150 లీటర్ల బెల్లపూట ధ్వంసం చేసినట్లు పోలీసులు మీడియాకు తెలిపారు. ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు వెల్లడించారు. నాటు సారా తయారు చేసిన , విక్రయించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ దాడుల్లో కంబదూరు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్, అనంతపురం ఎన్ఫోర్స్మెంట్ సీఐ లక్ష్మీ సుహాసిని, మొబైల్ పార్టీ సిఐ కృష్ణమూర్తి, డిటిఎఫ్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్, కంబదూరు ఎస్సై ప్రవీణ్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

క్రషర్ బంద్ చేయాలంటూ తహసీల్దార్‌కు వినతిపత్రం...

డి.హీరేహాళ్, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:

తహసీల్దార్ మునివేలు కు వినతిపత్రం ఇస్తున్న మలపనగుడి గ్రామస్థులు.

మండల పరిధి లోని మలపనగుడి గ్రామ సమీపంలోని కంకర మిషన్ క్వారీని తక్షణం బంద్ చేయించాలని కోరుతూ తహసీల్దార్ మునివేలుకు గ్రామస్థులు వినతి పత్రం సమర్పించారు. గురువారం డి.హీరేహాళ్ మండలంలోని మలపనగుడి గ్రామస్థులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ నాగళ్లి రాజు, ఆ గ్రామ సర్పంచ్ రుద్రేష్‌లతో కలిసి మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు క్రషర్ వల్ల కలిగే ఇబ్బందులు, ఆరోగ్యకరమైన సమస్యలు వివరిస్తూ వినతిపత్రం అందించి విన్నవించారు. ఈ నేపథ్యంలో బాధితులు మాట్లాడుతూ కంకర మిషన్ క్రషర్ నుండి వెలువడే దుమ్ము దూళి చుట్టుపక్కల రైతులు సాగు చేసిన పంటలపై పేరుకుపోయి దిగుబడి రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా క్వారీలో బ్లాస్టింగ్ చేయడంతో రైతుల బోరు బావుల్లో భూగర్భ జలాలు ఇంకిపోయి సాగునీరు పూర్తిస్థాయిలో పంటలకు అందక తీవ్రంగా నష్టపోతున్నట్లు వారు వాపోయారు. గత ఆరు సంవత్సరాల నుండి రైతులు అధికారుల చుట్టూ తిరుగుతూ విన్నవించుకోగా ఇప్పటిదాకా అధికారులు స్పందించలేదని వారు తహసీల్దార్‌తో విన్నవించారు. మా సమస్య పరిష్కారం కోసం రైతులు, గ్రామస్థులు ఏకమై క్రషర్ వద్దకు వెళ్లి క్రషర్ పనులు ఆపాలని కోరగా క్రషర్లోని వ్యక్తులు రైతులపై దౌర్జన్యం చేసి ఎవరికి చెప్పుకుంటారో, ఏమి చేసుకుంటారో చేసుకోండని రైతులపై దౌర్జన్యం చేయడం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై గురుప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందజేసి మాకు న్యాయం చేకూర్చాలని కోరుతూ ఈ విషయమై జిల్లా కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు, గనుల భూగర్భ శాఖ అధికారులకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాజా, అజయ్, శివ, కృష్ణ, దుర్గేష్, ఈరన్న, గోపాల్, ఆనంద్, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నపంటను పరిశీలించిన శాస్త్ర వేత్తలు

బెలుగుప్ప, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్ర వేత్త

మండల పరిధిలో ఆవులన్న గ్రామానికి చెందిన చాకలి మల్లికార్జున మొక్కజొన్న పంట పొలాన్ని జిల్లా శాస్త్ర వేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వారంలో చాకలి మల్లికార్జున మొక్కజొన్న పంట పొలాలో నాసిరకంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేశారు. జిల్లా శాస్త్ర వేత్తలు గురువారం పరిశీలించినీరు, మట్టి, కంకు నమూనాలను సేకరించి జిల్లా వ్యవసాయ అధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు మాధవి లత, లక్ష్మణ్, కళ్యాణదుర్గం విసి విజ్ఞాన కేంద్రం చెంగలరాయుడు, కళ్యాణదుర్గం సహాయ సంచాలకులు యల్లప్ప, మండల వ్యవసాయ అధికారి పృథ్యసాగర్, సర్పంచు రామ్మోహన్ చౌదరి, కుళ్లాయప్ప, గ్రామ వ్యవసాయ అధికారి తులసి తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువను పరిశీలించిన ఆర్డిఓ వసంతబాబు

కాలువను పరిశీలిస్తున్న ఆర్డిఓ వసంతబాబు

బెలుగుప్ప, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలో రామసాగ్రం గ్రామంలో గురువారం కళ్యాణదుర్గం ఆర్డిఓ వసంతబాబు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలువ మొదటి భాగంలో పెండింగ్ వర్క్స్ బ్యాలెన్స్‌ను త్వరలో పూర్తి చేయాలని పని చేసే అధికారులకు తెలియజేశారు. ఈ కాలువ పనులు వెడల్పుగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు షర్మిల, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారి సుదర్శన్, విఆర్ఓ ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ సొమ్ముతో ఉడాయించిన ప్లానింగ్ సెక్రటరీ...!

సచివాలయానికి తాళం వేసిన పెన్షన్ దారులు...!

ధర్మవరం, ఏప్రిల్ 3(ప్రభాతవార్త)

14వ సచివాలయానికి తాళాలువేసిన దృశ్యం

ధర్మవరం పట్టణంలోని లోనికోటలోని 14వ సచివాలయం లో ప్లానింగ్ సెక్రటరీ హరి పింఛన్ సొమ్ముతో ఉడాయించినసంఘటన గురువారం చోటు చేసుకుంది. పింఛన్ సొమ్మును తన సొంత ఖర్చులకు వాడుకుని పరారయ్యాడు. దీంతో విషయం తెలుసుకున్న పింఛన్దారులు ఆందోళన చెంది 14 వ సచివాలయానికి తాళంవేశారు. వివరాల మేరకు... మున్సిపాలిటిలోని 12వ వార్డ లోనికోటలో 14వ వార్డు సచివాలయంలో ప్లానింగ్ సెక్రటరీగా పనిచేసే హరి ప్రతినెలా సామాజాక పింఛన్ను పంపిణీలో అవకతవకలకు పాల్పడుతూ పెన్షన్ దారుల డబ్బును ఆలస్యంగా పంపిణీ చేసేవాడు. ఈ క్రమంలో ఈనెల 1వతేదీన బ్యాంకు నుండి రూ.1.50లక్ష డ్రా చేసి లబ్దిదారులకు పంపిణీ చేయాల్సి ఉండగా మంగళవారం 18 మంది లబిదారులు సచివాలయం వదకు వెళితే అక్కడ సమాధానం చెప్పేవారు లేకుండాపోయారు. దీంతో లబ్దిదారులు ఆగ్రహంతో సచివాలయానికి తాళం వేశారు. విషయాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ దృష్టికి సిబ్బంది గురువారం తీసుకువచ్చారు. దీంతో కమిషనర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. వీలైనంత త్వరగా డబ్బులు రికవరి చేసి పింఛన్దారుల సొమ్మును అందజేస్తామని కమిషనర్ తెలిపారు.

భర్త వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన వివాహిత...!

భర్త పై కేసు నమోదు చేసిన పోలీసులు...!

ధర్మవరం, ఏప్రిల్ 3(ప్రభాతవార్త)

తనను మానసికంగా హింసిస్తూ వేధిస్తున్నాడని. మునిమడుగు మీనా ఇచ్చిన పిర్యాదు మేరకు ఆమె భర్త క్రాంతిపై కేసు నమోదు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. వివరాల మేరకు ఇందిరమ్మకాలనీకి చెందిన క్రాంతి మద్యానికి బానిసై పనులకు వెళ్లకుండా ఉండేవాడు. దీంతో మద్యం సేవించి భార్య మీనాను మానసికంగా వేధిస్తు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని గురువారం ఆమె టూటౌన్ పోలీసులకు పిర్యాదుచేసింది. ఆమె పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ రెడ్డెప్ప తెలిపారు.

నూతన ఆలయం మరియు నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు తరలిరండి..

డి.హీరేహాళ్, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:

నూతనంగా నిర్మించిన ఆలయం

డి.హీరేహాళ్ మండల పరిధిలోని గొడిశెలపల్లి గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చచేపటిన్టనన ఆంజినేయస్వామి ఆలయాన్ని నిర్మించడం జరిగిందని, ఈ ఆలయానికి సంబంధించి నూతన ధ్వజస్థంభ ప్రతిష్టాన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహింనున్నట్లు ఈ కార్యక్రమాలకు తరలిరావాలని టిడిపి మండల కన్వీనర్ హనుమంతరెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన శ్రీ బయలు ఆంజినేయస్వామి ఆలయంలో ఈ నెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు వద పండితుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు శుక్రవారం సుప్రబాతసేవతో పూజా కార్యక్రమాలు ప్రారంబించి మహాగణపతి మోమం, శాంతి హోమం, చండి హోమం, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండవ రోజు శనివారం నవగ్రహ హోమం, సుదర్శన హోమం నిర్వహిస్తారన్నారు. అలాగే మూడవ రోజు ఆదివారం గంగపూజ, ధ్వజస్తంభ పూజ కార్యక్రమం నిర్వహించి రుద్ర హోమం, ఉదయం 8గంటల నుండి 9గంటల సమయంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించి మహా మంగళహారతి చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం సర్వ భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున ప్రతి ఒక్క భక్తులు శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కంబదూరులో మోస్తారు వర్షం

కంబదూరు, ఏప్రిల్ 03, ప్రభాత వార్త

వర్షం కురుస్తున్న దృశ్యం

మండలంలోని పలు గ్రామాలలో గురువారం తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసాయి. గత కొన్ని రోజులుగా వేసవి ఎండల వేడితో ప్రజలు సతమతవుతున్న వేళ మారిన వాతావరణం కాస్త ఉపశమనం కలిగించింది. దీంతో ఒక్కసారిగా మండలంలో వాతావరణం చల్లబడింది. ప్రధానంగా మండల కేంద్రంలో ఈదురు గాలులతో మోస్తార వర్షం కురవడంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది. ఆకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో వసంత బాబు పలు మండలాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయించారు. నేడు కూడ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది.

విలేకరులపై దౌర్జన్యాలను అరికట్టండి

పుట్టపర్తి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

రోజురోజుకు పాత్రికేయులపై జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య ప్రధాన కార్యదర్శి డి.బాబులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, సోమందేపల్లి లో ఉగాది పర్వదిన వేడుకల నేపథ్యంలో ఇరు వర్గాల గొడవల విచారణకు ఎస్సై పిలిపించగా సదరు వార్త కవరేజ్ విషయమై పోలీస్ స్టేషన్కు వెళ్లిన విలేకరి బి. శ్రీనివాసులు, మరో ఇరువురు విలేకరులపై భౌతిక దాడికి దిగడం హేయమైన చర్య అని అన్నారు. పాత్రికేయులపై భౌతిక దాడులు హెచ్చు మీరుతున్నాయని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల సమక్షంలోనే విలేకరులపై దాడులకు పాల్పడడం చూస్తే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరులు తమ వృత్తి రీత్యా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తపన పడుతుంటారని, అలాంటి సందర్భాల్లో కొంతమంది స్వార్థపరులు తమ స్వార్థపూరిత ప్రయోజనాల కోసం విలేకరులను బెదిరించడం, భౌతిక దాడులకు దిగడం అప్రజాస్వామికమన్నారు. ఇప్పటికైనా పాత్రికేయులపై దాడులకు పాల్పడుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని స్వేచ్ఛగా పారదర్శకమైన వార్తలు ప్రజలకు అందేలా సహకరించాలని కోరారు.

టిడిపి సభ్యత్వ కార్డులతో కార్యకర్తలకు భరోసా

టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య

కనగానపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త

సభ్యత్వ కార్డులను అందజేస్తున్న కన్వీనర్ యాతం పోతులయ్య

మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు గురువారం మండల టిడిపి కన్వీనర్ యాతం పోతులయ్య ఆధ్వర్యంలో టిడిపి పార్టీ సభ్యత

ఆర్థిక బిల్లులో ప్రతిపాదించిన పెన్షన్ రూల్స్ సవరణ వెంటనే విరమించాలి
- బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్, ఇతర కేంద్ర ప్రభుత్వ పెన్షనర్స్ నిరసన కార్యక్రమం

అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో

కేంద్రప్రభుత్వం ఇటీవల లోక్ సభలో 25 తేదీ మార్చి, 27వ తేదీ రాజ్యసభలో ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లులో పెన్షన్ రూల్స్ వాలిడేషన్ సవరణకు వ్యతిరేకంగా పెన్షనర్ల దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ అండ్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్‌ల కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు సంయుక్తంగా గురువారం అనంతపురం టెలికం ఆఫీస్ వద్ద ధర్నా/నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు తెలియజేస్తూ.. ఆర్థిక బిల్లులో ప్రతిపాదించిన పెన్షన్ రూల్స్ సవరణ వెంటనే విరమించాలని, 8వ కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ సంఘంలో బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ల రివిజన్ అంశం పాయింట్ ఆఫ్ రిఫరెన్స్‌గా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ పెన్షన్ రూల్స్ వ్యాలిడేషన్ వలన భవిష్యత్తులో పే కమిషన్ల వలన వచ్చే పెన్షన్ రీవిజన్ పాత పెన్షనర్స్‌కు వర్తించకుండా పోయే అవకాశం ఉంది. ఈ సవరణను అందరూ పెద్దఎత్తున నిలదీస్తూ వ్యతిరేకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి ఎం.రాజాశేఖర రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎ.విశ్వనాథ, సర్కిల్ సహాయ కార్యదర్శి ఎం.సుభాన్, బ్రాంచ్ కార్యదర్శి పి.బాలరంగయ్య, కుమార్, మహ మ్మద్ అలీ తదితర సభ్యులు, ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్, డివోటి పెన్షనర్స్ అసోసియేషన్ తరపున జిల్లా కార్యదర్శి చాలా శివప్రసాద్, జిల్లా అధ్యక్షులు జి.చంద్రశేఖర్, ఇతరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అనంతపురం జిల్లా పెన్షనర్స్ సంఘాల జిల్లా అధ్యక్షులు పెద్దన్న గౌడ్, జిల్లా కార్యదర్శి జయరామప్ప, ఆర్.రవీంద్ర మొదలగువారు పాల్గొని మద్దతు తెలియజేశారు. కార్యక్రమానికి పోస్టల్ పెన్షనర్స్ వన్నప్ప, చంద్రశేఖరాచారి, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ పెన్షనర్స్ తరపున నర్సింలు, నేషనల్ శాంపిల్ సర్వే డిపార్ట్మెంట్ తరపున నాగభూషణం మరి ఇతర శాఖల తరుపున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు ఏం.ఓబులు పాల్గొని ప్రసంగించి మద్దతు తెలియజేశారు. తదుపరి ప్రధాన మంత్రి నరేంద్ర మోడికి వినతి పత్రాన్ని జిల్లా జనరల్ మేనేజర్ ముజీబ్ పాషా ద్వారా, పోస్టల్ సూపరింటెండెంట్ ద్వారా పంపించారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న పెన్షనర్లు

శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీలో పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు మెస్ హాల్లో ప్లేట్లను ఏర్పాటు చేయాలి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో మెస్ హాల్లో, డిపార్ట్మెంట్‌లలో మౌలిక సదుపాయాలను కల్పించాలని యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు మెస్ హాల్లో ప్లేట్లను ఏర్పాటు చేయాలని యూనివర్సిటీలో ఉన్నటువంటి క్యాంటీన్, షాప్‌లను టెండర్‌లను ఏర్పాటు చేయాలని ఎస్కేయూ రిజిస్ట్రర్ రమేష్ బాబుకి విద్యార్థి సంఘాలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్కేయూ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి రమణయ్య, వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు హేమంత్ కుమార్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీలో పీజీ, పిహెచ్‌డి చదివే విద్యార్థులకు మెస్‌హాల్లో భోజనం చేయాలంటే హాస్టల్లో నుంచి ప్లేట్లు తీసుకుపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.

అదేవిధంగా ప్రతి డిపార్ట్మెంట్‌కు మంచినీటి సౌకర్యం కల్పించాలని, యూనివర్సిటీలో ప్రతి డిపార్ట్మెంట్‌లోనూ వాష్ రూమ్స్ క్లీన్ చేయడానికి వర్కర్స్ కూడా లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా యూనివర్సిటీకి జన్మభూమి క్యాంటీన్, యూనివర్సిటీ పరిధిలో ఉన్న షాపుల టెండరు కాలం ముగిసి 40 రోజులు పూర్తి అవుతున్నప్పటికీ రీ టెండర్లు వేయడానికి యూనివర్సిటీ అధికారులు ముగ్గు చూపటం లేదన్నారు. ఖాళీ చేయమని జన్మభూమి క్యాంటీన్, షాపులకు నోటీసులు ఇచ్చిన ప్పటికీ టెండర్ పాడిన వారు ఖాళీ చేయలేని పరిస్థితి మరి ఇవాళ యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి జన్మభూమి క్యాంటిన్, షాపుల ను ఖాళీ చేపించి తక్షణమే యూనివర్సిటీ అధికారులు వీటిని టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జగదీష్, శీనునాయక్, సాయిమహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్కేయూ రిజిస్టర్ రమేష్ బాబుకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులు భర్తీ చేయాలి - ఎఐఎస్ఎఫ్ ఎస్కే యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి సాకే రమణ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీ అనంతపురం జిల్లా కేంద్రం ఎంతో మంది మేధావులను తయారు చేసిన విశ్వ విద్యాలయం అటువంటి యూనివర్సిటీలో చదువు చెప్పాడానికి ప్రొఫేసర్లు లేని పరిస్థితి కనిపిస్తోందని ఎఐఎస్ఎఫ్ ఎస్కే యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి సాకే రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ.. గతంలో ఎలాగో భర్తీకి నోచుకోలేదు,

ఎన్‌డిఎ ప్రభుత్వంమైన భర్తీ చేస్తుందను కుంటే.. అనుకున్న పిహెచ్‌డి, ఎంపీల్ పూర్తి చేసిన విద్యార్థులకు నిరాసే మిగిలిం దన్నారు. 10 నెలలు అవుతున్న ఇంత వరకు భర్తీకి నోచుకోనిపరిస్థితి ఎస్కే యూనివర్సి టీలో 33 డిపార్ట్మెంట్ల ఉండగా విద్యార్థిని విద్యార్థులకు బోధించడానికి కేవలం 20 మంది ప్రొఫెసర్లు ఉండడం చాలా బాధా కరం, కావున యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న 300 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తామన్న ఎన్‌డిఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి అదేవిధంగా యూ నివర్సిటీలో చదువుతున్న పీజీ విద్యార్థులకు శాపంగా మారినటువంటి జీవో నెంబర్ 77 రద్దు చేయాలని కోరారు. విద్యార్థులకు విద్యను బోధించే ఉపాధ్యాయ నోటిఫికేషన్ విడుదల చేయాలనేసి శ్రీకృ ష్ణదేవరాయ యూనివర్సిటీ కార్యదర్శి రమణయ్య కూట మి ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

సాకే రమణ

బిసి మంత్రి ఇలాకాలోనే బీసీ విలేకరిపై దాడికి యత్నం..!
- దాడిని ఖండించిన బెస్త సేవా సంఘం నేతలు

అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ సొంత నియోజకవర్గం పెనుగొండ పరిధిలో గల సోమందేపల్లి గ్రామంలో పోలీసుస్టేషన్ ఆవరణలో, పోలీసుల సమక్షంలో, కొంతమంది దుండగులు ఎస్సై పైనే తిరుగుబాటు చేస్తున్న సంఘటనను చిత్రీకరిస్తున్న విలేఖరి బెస్త శ్రీనివాసులు పై అదే దుండగులు దాడికి తెగబడుతుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారని బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదంటే ఈ ప్రభుత్వానికి పోలీసులపై ఉన్న గౌరవం, పోలీసులకు సామాన్య ప్రజలపై ఉన్న గౌరవం అర్థం అవుతోందన్నారు.

మంత్రి సవితమ్మ నిద్ర లేచినప్పటి నుంచి కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలకు ఎక్కడా తావు లేదని, బలహీనులపై ఈగ వాళ్ళని వ్వమని, ఇది బీసీల ప్రభుత్వం అని, గత ప్రభుత్వంలో లాగా చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే అదే చట్టం ముందు నిలబెడతామనే మాటలు ప్రతి రోజు చూస్తున్నాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు రక్షణ కల్పిస్తారో లేదో కానీ, తన సొంత ఇలాఖాలోనే సాక్షాత్తు పోలీసుల సమక్షంలోనే ఒక బీసీ కి అన్యాయం జరుగుతుంటే ఈ ప్రభుత్వంలో కదలిక లేదంటే మంత్రి గారి మాటలలో విలువ ఎంతో అర్థమవుతోందన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి..పార్టీలు మారుతుం టాయి.. కానీ చట్టం మారదు. అందుకని పోలీసులు తాము చేయాల్సిన పనిని చట్టపరధిలో చేయకపోతే దాని ఫలితాలు పోలీసులే అనుభవించాల్సి వస్తుందన్నారు. అందుకని విలేకరి శ్రీనివాసులపై దౌర్జన్యం చేసిన సిసి హరి, వారి అనుచరులు అనిల్, రామాంజిలపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బెస్త సేవా సంఘం అనంతపురం జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది.

ఆ హెచ్ఎంపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం
జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

విడపనకల్లు మండలం హవళిగి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బండారు నారాయణస్వామి అదే పాఠశాలలో పనిచేసే టీచర్లు మూడు రోజుల క్రితం తనకు ఫిర్యాదు చేశారని డీఈవో ఎం.ప్రసాద్ బాబు గురువారం వార్త విలేఖరికి తెలిపారు. ఆ పీఎస్ హెచ్ఎం టీచర్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, స్కూల్ గ్రాంట్‌ను పాఠశాల అవసరాలకు వినియోగించడం లేదని, పలు విషయాలను అడిగితే బిగ్గరగా ఆరుస్తూ ...అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని, నాణ్యతలేని ఎండియంను విద్యార్థులకు పెడుతున్నారని, కొన్ని సందర్భాలలో మద్యం సేవించి వస్తారని, మహిళ టీచర్లను అవమానకరంగా మాట్లాడుతున్నారని, ఆయన వలన ప్రశాంతత లేదని, ఆయనపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని టీచర్లు రాతపూర్వకంగా కోరారన్నారు. దీనిపై విచారణ చేసి నివేదిక అందజేయాలని ఆ మండల ఎంఈవో-1 శ్రీనివాసరావును ఆదేశించామన్నారు. ఆ పీఎస్‌హెచ్ ఎంపై గతంలో కూడా అనేక ఆరోపణలు రావడంతో విచారణ చేసి షోకాజ్ నోటీసు కూడా ఇచ్చామని ఆ మండల ఎంఈవో-1 డీఈవోకు తెలియజేశారు. తాజాగా వచ్చిన ఫిర్యాదుపై స్పాట్ వాల్యూషన్ ముగిసిన తర్వాత విచారణ చేసి నివేదికను డీఈవో అందజేస్తామని ఆ ఎంఈవో-1 తెలిపారు. అయితే ఆ పీఎస్‌హెచ్ఎంను కాపాడేందుకు ఓ టీచర్ సంఘం నాయకుడు ప్రయత్నాలు చేస్తున్నారని, అయితే ఆ నాయకుడు ఆ ఒక్క పీఎస్‌హెచ్ఎం వైపు ఉంటారా? లేక బాధిత టీచర్ల వైపు ఉంటారా? అన్నది తెలియాల్సి వుంది. విచారణ అధికారి కూడా ఎలాంటి ఒత్తిడిలకు తలొగ్గకుండా నిష్పాక్ష పాతంగా విచారణ చేయాలని బాధిత టీచర్లు కోరుతున్నారు.

శ్రీ సీతారాముల కళ్యాణం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో

అనంతపూర్ స్థానిక శ్రీనివాస్ నగర్‌లో గల సీతారామాం జనేయ దేవస్థా నంలో ఆరో తేదీ ఆదివారం శ్రీరాయపవయిపి పురస్కరించుకుని శ్రీసీతారామ కళ్యాణం ఆహ్వాన పత్రిక ఆవిష్కరిచారు. ఈ సందర్భం గా ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డరాము మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ శ్రీరామనవమికి శ్రీ సీతారా ముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్య లు, భక్తాదులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. ఉదయం సుప్ర భాత సేవ నుం చి అభిషేకాలు, అర్చనలు, సీతారామకళ్యాణం సాయంకాలం ఊరేగింపు, రాత్రి పవళింపు సేవ, అన్ని కార్యక్రమాలకి భక్తులు హాజరై శ్రీరాములు కృ పకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం ఆలయ కమి టీ సభ్యులు రాంప్రసాద్, రామ్మూర్తి, మహేంద్ర, ప్రసాద్, అనిల్, ముఖే ష్, శ్రీనివాసులు, శివ, సురేష్, ప్రకేష్, నాగరాజ, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు
జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

తాజాగా జరిగిన పదో తరగతి రెగ్యులర్, ఓపెన్‌స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రత్యేక్షంగా కృషి చేసిన జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్‌కుమార్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డీఈవో ఎం.ప్రసాద్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ప్రారంభం కాక ముందు నుంచి ఆఖరి వరకు ప్రతి రోజు జిల్లా కలెక్టర్ పరీక్షలపై పర్యవేక్షణ చేశారన్నారు. ఓపెన్‌స్కూల్ పదో తరగతి ప్రశ్నపత్రం గల్లంతు విషయంలో కూడా జిల్లా కలెక్టర్, ఆర్జేడీ కె.శామ్యూల్ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తనకు ఆదేశించారన్నారు. అలా జిల్లా కలెక్టర్, ఆర్జేడీ ప్రతి రోజు పర్యవేక్షణ చేయడం వలన రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖ, వైద్య శాఖ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది సహకారంతో పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

రాజారామ్‌కు మక్కెన రామసుబ్బయ్య పురస్కారం

అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ మక్కెన రామసుబ్బయ్య ఫౌండేషన్, విజయవాడ వారి సాహితీ పురస్కారం 2024 సంవత్సరానికి ప్రముఖ కవి, విమర్శకుడు రాజారామ్‌కు లభించింది. రాజారామ్ రాసిన విమర్శ వ్యాసాల సంపుటి "పూలమీద వాలి న తేనెటీగ'కు ఈ పురస్కారం లభించింది. త్వరలో విజయవాడలో జరగ బోయే పురస్కార ప్రదాన సభలో ఏడువేల రూపాయల నగదు బహు మతి తో పాటూ జ్ఞాపిక, దుశ్శాలువాతో రాజారామ్‌కు కవి సత్కారం జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజారామ్‌కు మక్కెన రామ సుబ్బయ్య పురస్కారం లభించినందుకు "స్పందన" ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర శాస్త్రి, ఆచార్య రాచపాళెం, డా.శాంతి నారాయణ, ఉప్పరపాటి వెంకటేశులు, తరిమెల అమరనాథరెడ్డి, తదితర సాహితీవేత్తలు అభినందనలు తెలియజేశారు.

రాజారామ్

2శ్రీ చైతన్యలో ఐఎన్‌టిఎస్ఓ పరీక్షలో విద్యార్థుల విజయకేతనం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఐఎన్‌టిఎస్ఓలో తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి విద్యార్థులను మెడల్స్, సర్టిఫికెట్లతో అభినందించారు. కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలోని విద్యార్థులు మొత్తంగా 278 పథకాలను సాధించారు. వీరిలో నాలుగో తరగతికి చెందిన ఆద్రికరాయ్ అనే విద్యార్థిని మొదటి స్థానంలో నిలిచి లాప్ టాప్‌ని సాధించింది 197 మంది గోల్డ్ మెడల్స్‌ని 66 మంది కన్సోలేషన్, మెరిట్ సర్టిఫికెట్స్ ని, 6 మంది స్పెషల్ ప్రైస్‌ని, ద్వితీయ బహుమతిని ఒక్కరు, తృతీయ బహుమతిని ఇద్దరు, నాలుగవ బహుమతిని ఇద్దరు, ఐదవ బహుమ తిని ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యా య బృందాన్ని ఏజీఎం సుబ్బారెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం ఏవో గోపాల్ అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్, దీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, ప్రైమరీ ఇన్చార్జ్ భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్ఓలో సత్తా చాటిన విద్యార్థులు

కిమ్స్ సవేరాలో అరుదైన వైద్య చికిత్స - ప్రోటెస్ట్ సమస్యకి సర్జరీ లేకుండానే వైద్యం

అనంతపురం సిటీ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

కిమ్స్ సవేరాలో మరో అరుదైన వైద్య సేవలను అందించారు. 75 ఏళ్ల వృద్ధుడికి సర్జరీ లేకుండానే ప్రొటెస్ట్ సమస్యకు వైద్య సేవలను అందించారు. కిమ్స్ సవేరా సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వేషనల్ కార్డియాలజిస్టు డాక్టర్ మూడే సందీప్ తెలిపిన వివరాల మేరకు 75 ఏళ్ల వృద్ధుడికి ప్రోస్టేట్ బాగా పెరిగి అప్పటికే రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలతోపాటు గుండె బలహీనత కూడా ఉందన్నారు. 130 సిసికి చేరిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో శస్త్ర చికిత్సలు అసాధ్యమైనప్పటికీ కిమ్స్ సవేరా అత్యాధునిక పరిజ్ఞానం కలిగిన ప్రోస్టేటిక్ ఆర్థరీ ఎంబోలోజేషన్ (పిఎఇ) విధానంలో చికిత్సను అందించి నయం చేయడం జరిగిందన్నారు. ఇలాంటి సమస్యలు 51 నుంచి 60 ఏళ్ల మధ్యలో పురుషుల్లో ఎక్కువగా వస్తుంటాయని, సమస్య వల్ల మూత్ర విసర్జనలో కష్టం, అత్యవసరంగా వెళ్లాల్సి రావడం, తరచూ మూత్ర విసర్జనకే పోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతుం టాయన్నారు. బిపిఎ విధానం వల్ల సాంప్రదాయ శస్త్ర చికిత్స లో ఉండే రక్తస్రావం, నొప్పి, ఇతరాత్ర అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావన్నారు. అంతేకాకుండా పిఎఇ విధానం చికిత్సను అందిస్తే తక్కువ సమయంలోనే రోగులు కోలుకునే అవ కాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చికిత్సలు అందించిన వైద్యులకు బాధితులు కృతజ్ఞతలు తెలియ జేశారు. సమావేశంలో డాక్టర్ దుర్గా ప్రసాద్, డా.మధు సూధ న్‌రెడ్డిలు పాల్గొన్నారు.

బాధితనితో కిమ్స్ సవేరా వైద్యులు

సెయింట్ అగస్టీన్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సంబరాలు

చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందుకున్న చిన్నారులు

అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణంలోని సెయింట్ అగస్టీన్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సంబరాలు ఆనందోత్సాహాలలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన రవికాంత్ రమణ, డాక్టర్ ఆత్మారామ్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలతో అభినందించారు. కరస్పాండెంట్ సిస్టర్ మేరీ, సిస్టర్ అసంతలు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సుజాత, విద్యార్థినీ విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్నిచారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాఠశాల ప్రంగణమంతా పండుగ వాతావరణం నెలకొల్పారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి
డా.ఎం.వంశీకృష్ణ

మాట్లాడుతున్న కార్డియాలజిస్ట్ డాక్టర్.ఎం.వంశీకృష్ణ

విద్యార్థులకు బహుమతులు అందజేసిన దృశ్యం

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్.ఎం.వంశీకృష్ణ అన్నారు. జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం పాతూరు లోని ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్కూలు స్థాయి నుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని ఎప్పుడైతే మన మనసులో ప్రశ్న మొదలవుతుందో అప్పుడే మన మెదడు చాలా చురుగ్గా పనిచేస్తున్నట్టని అటువంటి వాళ్లే భవిష్యత్తులో గొప్పగా రాణించగలరని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎక్స్ పోలో "మూఢనమ్మకాలు శాస్త్రీయ దృక్పథం"అనే అంశంపై నిర్వహించిన పోటీలలో అనంతపురంకు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి రావడం చాలా గర్వకారణమని, జెవివి నగర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ పి.ప్రసూన తెలియజేశారు. శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ నిర్మాణంలో జెవివి కీలక పాత్ర పోషిస్తుందని దీనికి మంచి ఉదాహరణగా ప్రశాంతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులని అన్నారు. మంత్రాలు, మహిమలు అంటూ ఏమీ ఉండవని ఉండేదంతా సైన్స్ అని కావున విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించడం అలవర్చుకోవాలని ఆమె విద్యార్థులను కోరారు. సభ అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయిలలో బహుమతి పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, పుస్తకాలను బహూకరించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో తరిమెల అమర్ నాథ్ రెడ్డి, సలీం,స్కూల్ యాజమాన్యం ఎన్.ఎం.ఇక్బాల్, షమీం జెవివి నగర నాయకులు రామిరెడ్డి, తిరుపాలు, రామకృష్ణ, ప్రసాద్ రెడ్డి, లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఎన్ఎస్ఎస్ యూనిట్ పోషన్ అభియాన్ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల, స్వయం ప్రతిపత్తి అనంతపురం ఎన్ఎస్ఎస్ యూనిట్-2 నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగారెండవ రోజు కురు గుంట గ్రామంలోని ఎంపియుపి స్కూల్‌లో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల జువాలజీ లెక్చరర్ జిఎల్ఎన్.ప్రసాద్ విద్యార్థులలో అనీమియా, పోషకాహార లోపం రాకుండా ఎలాంటి ఆహారం తీసుకోవాలి, సమతుల్య ఆహారం శరీరానికి అందించటం కోసం (ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్స్, మినరల్స్ ఉన్ని పదార్థాలు ఏవి తీసుకోవాలి, ఎంత మోతాదులో ప్రతిరోజు తీసుకోవాలి అన్న విషయాలపై కూలంకుషంగా వివరించారు. తరువాత రసాయన శాస్త్ర అధ్యాపకులైన డా.పి.రామకృష్ణ, ప్లాస్టిక్ చరిత్ర, లాభనష్టాలు, 120 మైక్రాన్‌ల ప్లాస్టిక్ కవర్లను వాడొచ్చని, అది రక్షణ కవచాలుగా, హెల్మెట్, ఎయిర్ బ్యాగులు పని చేస్తాయని తెలిపారు. అదే విధంగా ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా కాటన్ సంచులు, బాబు స్టాలను, స్టీలు, గాజు, మట్టి వస్తువులు అదేవిధంగా భోజనాలకు అరటాకులను, విస్తరాకులను వాడాలని సూచించారు. తరువాత ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యవరణానికి, ఆరోగ్యానికి వచ్చే ముప్పును తెలియజేయడానికి డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. స్వర్ణాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ వాలంటీర్ల చేత ఎన్ఎస్ఎస్ పిఓ ఎం.విష్ణుప్రియ చేయించారు.

పోషన్ అభియాన్‌పై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు

ఆలయ స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టండి

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : స్థానిక అభయాంజనేయస్వామి ఆలయ స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ అనంతాచారికి గురువారం ఆర్సీపి నాయకులు మున్నా, రామచంద్రలు వినతిపత్రం ఇచ్చారు. ఆలయంలో నిత్యకైంకర్యాల నిర్వాహణ కోసం నేపాల్ దేశంకు చెందిన ఒ వ్యక్తిని గ్రామపెద్దలు నియమించడం జరిగిందని, వసతి కోసం ఆలయానికి సంబంధించిన స్థలంలో ఇంటిని నిర్మాణం కోసం కొంత మేర స్థలాన్ని ఆ వ్యక్తి పేరుతో ఇంటిపట్టా మంజూరు చేయించారని, కాగా సదరు వ్యక్తి ఆలయ అభివృద్ధిని విస్మరించి సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నాడని, ఆలయ ప్రాంగణంలో జనరళ్ దుకాణం ఏర్పాటు చేసుకుని గుడి స్థలాన్ని అక్రమించుకుంటున్నాడని, ఇంటి పట్టాను రద్దుపరచి ఆలయంలో స్థానికులను పూజారిగా నియమించాలని మున్నా, రామచంద్రలు తహశీల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్సీపి నాయకులు

స్టేట్ బ్యాంకులో రైతులందరూ పంట రుణాలు రెన్యువల్ చేయండి...

కూడేరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మ

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో తల్లి పాల నిధి (హ్యూమన్ మిల్క్ బ్యాంకు) ఏర్పాటుకు సన్నాహాలు

తల్లి పాల నిధి ఏర్పాటు చేయడానికి సిద్ధం అవుతున్న గదులు

తల్లిపాలన సేకరించడానికి అవసరమయ్యే స్టోరేజీ ట్యాంక్

ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 3 ప్రభాతవార్త

నవజాత శిశువులకు తల్లిపాలే తొలి వ్యాక్సిన్ అమృతం. అనారోగ్యంతో ఉన్న శిశువులు, తక్కువ బరువుతో ఉన్న శిశువులు, నెలలు నిండకుండా పుట్టిన శిశు వులు, ఆపరేషన్ జరిగిన శిశువులు, డెలివరీ అయిన వెంటనే తల్లి చనిపోయిన శిశువులకు, దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవు తున్న బాలింతల శిశు వులకు, తల్లికి దూ రంగా ఆసుపత్రి ఎన్ఐసీయూలో చికిత్స పొందుతున్న నిరుపేద శిశువులకు తల్లిపాల ఆవశ్యకత చాలా అవసరం. ఆ అవసరాన్ని గుర్తించి హ్యూమన్ మిల్క్ బ్యాంకు ఏర్పాటు చేయాలని సంకల్పంతో ప్రభుత్వ సర్వ జన వైద్యశాల సూపరిం డెంటెంట్ డా. కె .ఎస్. ఎస్. వెంకటే శ్వరరావు చొరవతో ప్రభుత్వ సర్వ జన వైద్యశాల లో తల్లిపాల నిధిని ఏర్పాటు చేయబోతున్నారు.

ఇది చిన్నపిల్లల పాలిట ఒక వరంగా చెప్పవచ్చు. పాల కొరతతో కొందరు తల్లులు ఇబ్బందులు ఎదుర్కొ ంటూ ఉంటారు, మరి కొందరు తల్లులు తమ బిడ్డలకు పాలు తాగి ంచిన తర్వాత మరికొంత పాలు మిగిలిపోవడంతో ఇబ్బందులు పడు తుంటారు. దాత దగ్గర నుండి ఆ పాలన సేకరించి నవజాత శిశువులకు అందించి వారి మరణాల రేటును తగ్గించే బృహత్తరకరమైన కార్యక్రమమే తల్లి పాల నిధి ఏర్పాటు. వివిధ కారణాలతో ఎక్కువమంది తల్లులు తమ బిడ్డలకు పాలు ఇవ్వడంలో సమస్యలు ఎదుర్కొంటుండగా అలాం టివారికి ఈ హ్యూమన్ మిల్క్ బ్యాంక్ వరంగా మారుతుంది.

ఈ పాల బ్యాంకుకు వచ్చే తల్లులు బిడ్డలకు పాలు ఇచ్చే సదుపాయంతో పాటు బ్యాంకుకు పాలు జమ చేసేందుకు వేర్వేరుగా సదుపాయాలు ఉన్నాయి. పాలను మొదట పరీక్షించి, పాశ్చరైజ్ చేసి, పాల ను మైనస్ 18 డిగ్రీల వద్ద భద్రపరిచి ఆరు నెలల వరకు వినియోగి ంచుకోవచ్చు. రాష్ట్ర చరిత్రలో ఇప్ప టివరకు కేవలం రెండు చోట్ల మాత్రమే తల్లిపాల నిధి బ్యాంక్ ఉంది. సాక్షాత్తు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో తల్లిపాలు బ్యాంకు ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు తాడిపత్రికి చెందిన ఆర్ జె స్టీల్స్ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా తల్లిపాల నిధిని ఏర్పాటు చేయడానికి రూ 35 లక్షలు, ఎంపీ లా డ్స్ 10 లక్షలు నిధుల సహకారంతో అనంతపురంలో మొట్టమొదటిసా రిగా నవజాత శిశువులకు వరంగా విశిష్ట సేవలు అందించడానికి హ్యూమన్ మిల్క్ బ్యాంకును ప్రారంభిస్తున్నారు. త్వరలో తల్లిపాల నిధి ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రారంభించనున్నారు.

వైద్యులు సమయపాలన పాటించాలి

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించే వైద్యులు సమయపాలన పాటించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావులు వైద్యులకు సూచించారు. గురువారం స్థానిక మెడికల్ కళాశాలలోని సమావేశ మందిర ంలో అన్ని విభాగాధిపతులు ప్రొఫెసర్లుతో వారు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశానుసారం ఎవరైనా అధికారి కానీ డాక్టర్లు కానీ మూడు రోజులు ఆలస్యంగా తమ అటెండెన్స్ న నమోదు చేస్తే ఒక సీయల్ గా పరిగణిస్తామని అలాగే నెలలో తొమ్మిది రోజులపాటు ఆలస్యంగా విధులకు హాజరైనట్లయితే ఒకరోజు విధులకు హాజరు కానట్టుగా వారిని గుర్తిస్తామని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు సమయపాలన పాటిస్తూ కచ్చితంగా హాజరవుతున్న అనస్తీసియా ప్రసూతి విభాగం వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్ డాక్టర్ శంషాద్ బేగంలన సన్మానించారు. అనంతరం మెర్టాలిటీ సమావేశం నిర్వహించి ఈ నెలలో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్యం పొందుతూ చనిపోయిన ముగ్గురు పేషంట్ల కే స్టడీస్ స్టడీ చేయాలని నిర్ణయించారు ఈ కేస్ స్టడీస్ ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్యాన్ని

హెచ్ ఓ డి ల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రిన్సిపల్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.మాణిక్యరావు వెంకటేశ్వరరావులు

అందించే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గతంలో ఇలాంటి సమావేశాలు నిర్వహించలేదని ప్రస్తుత ప్రిన్సిపల్ మాణిక్యరావు చొరవతో ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నారని పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశాల్లో ఆచార్యులు రామస్వామి నాయక్, శ్రీనివాసులు, భీమసేన ఆచారి, కె ఎల్ సుబ్రహ్మణ్యం, శివ శంకర నాయక్ ఇతర ఫ్యాకల్టీ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

సకాలంలో నీరు తీసుకోండి ఆరోగ్యంగా ఉండండి

అనంతపురం వైద్యం ఏప్రిల్ 3 ప్రభాతవార్త రసకాలంలో చిన్నారులు నీళ్లు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు సుంకర రమేష్ తెలిపారు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ, శ్రీ రాఘవేంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ లు సంయుక్తంగా 'వాటర్ బెల్" కార్యక్రమాన్ని అనంతపురం రూరల్ పరిధి చియ్యేడు గ్రామం లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు విజయ కుమార్ ఎస్సార్ ఎడ్యు కేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రాఘవేంద్ర ఎడ్యుకే షనల్ సొసైటీ వ్యవస్థాపకులు కె.మల్లికార్జున లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వాటర్ బెల్ కార్యక్రమాన్ని మా పాఠశాల నందు నిర్వహించడం చాలా సంతోషదాయకమని ఈ కార్యక్రమానికి తోడుగా ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ , శ్రీ రాఘవేంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ లు పాల్గొని విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ను ఉచితంగా అందజేశారు. ఈ వాటర్ బాటిల్స్ నందు నీరు నింపుకొని విద్యార్థులు సమయానికి క్రమం తప్పకుండా గంట గంటకు నీరు త్రాగాలని ఆయన తెలిపారు. ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సుంకర రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వాటర్ బెల్ కార్యక్రమాన్ని మొట్టమొదటిగా అనంతపూర్ జిల్లా చియ్యుడు గ్రామం నందు జడ్పీ హైస్కూల్ నందు మా సంస్థ ద్వారా ప్రారంభించడం జరిగిందని ,

విద్యార్థులకు వాటర్ బాటిల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

ముఖ్యంగా ఎండాకాలంలో నీరు సరైన సమయంలో త్రాగక విద్యార్థులు అనేక అనారోగ్యాలకు గురికాకుండా నిర్ణీత సమయంలో నీరు తాగాలని పాఠశాలలలో గంట గంటకు వాటర్ బెల్ కొడుతూ విద్యార్థులు నీరు త్రాగే విధంగా ఉపాధ్యాయులు సహకరిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి .ప్రసిల్లా, శ్రీ రాఘవేంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కె.శివ ,సభ్యులు రవీంద్ర, నాగరాజు,ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటీర్లు కే .మహేంద్ర, జి . నందిత,, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పియంశ్రీ అభివృద్ధి పనులలోజిల్లా అగ్రస్థానం.డీఈవో జీ కృష్ణప్ప

శరవేగంగా జరుగుతున్న పీఎంశ్రీ పనులు - జిల్లాలో ఫేస్ I, ఫేస్ 2 కింద 44 పాఠశాల ఎంపిక 44 పాఠశాలల అభివృద్ధికి 9.14 కోట్లుతో పనులు

కొత్తచెరువు ఏప్రిల్ 03 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో పీఎంశ్రీ పాఠశాలలలో ఫేజ్1, ఫేజ్ 2 పనులు శరవేగంగా జరుగుతున్నాయి ఇప్పటికే 12 స్కూల్లో కెమిస్ట్రీ ల్యాబ్స్ పూర్తి చేశామని 25 పాఠశాలలో క్రీడా మైదానాలు పనులు పూర్తి కావడం జరిగిందని మే నెల చివరి పనులు పూర్తి చేస్తామని డిఇఓ జీ కృష్ణప్ప తెలిపారు రాష్ట్రంలోనే సత్యసాయి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద జిల్లావ్యాప్తంగా 44 పాఠశాలల్లో 9.14రూ.కోట్ల విలువైన పనులు రెండు విడతల్లో మొదలయ్యాయి, ఇందులో ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయి. మొదటి విడతలో 12 పాఠశాలల్లో కెమిస్ట్రీ ల్యాబ్స్ పనులు శరవేగంగా పూర్తి చేసి, జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. . మొదటి విడతలో రూ. 3.12 కోట్లతో కెమిస్ట్రీ ల్యాబ్స్ , లైబ్రరీ రూమ్స్, కిచెన్ గార్డెన్ల, ప్లేగ్రౌండ్స్ పనులు చేపట్టారు.,జిల్లాలో ఫేజ్ 1, ఫేజ్ 2 కింద 44 పాఠశాలలను ఎంపిక చేశారు. మొదటి విడతలో 37 రెండో విడతలో 8 పాఠశాలలను ఎంపిక చేశారు. మొదటి విడత పనులు ఇప్పటికే పూర్తిగాకా, రెండో విడత పనులు కూడా స్లాబ్స్ వేయడం జరిగింది వీటిని కూడా మే చివరికి పూర్తిచేస్తాం. పీఎంశ్రీ అభివృద్ధి పనుల్లో జిల్లా రాష్ట్రంలో ముందంజలో నిలిచింది. మొదటి విడతలో చేపట్టిన పనులు ఇప్పటికే పూర్త య్యాయి. ముఖ్యంగా మొదటి విడతలో కెమిస్ట్రీ ల్యాబ్స్ మరుయు ప్లేగ్రౌండ్స్ అభివృద్ధి చేసి, క్రీడాపరికరాలను స్కూళ్లకు సమకూర్చారు. ఒక్కో కెమిస్ట్రీ ల్యాబ్ను రూ.15.58 లక్షలతో ఏర్పాటు చేశారు. ఇలా 12 స్కూళ్లలో కెమిస్ట్రీ ల్యాబ్స్ను అభివృద్ధి చేశారు. మొత్తం రూ. 1.90 కోట్లతో కెమిస్ట్రీ ల్యాబ్ను చాలా త్వరలో పూర్తి చేశారు. ఈ అంశంలో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. దీంతో రాష్ట్ర ఉన్నతాధికారులు సమగ్రశిక్ష జిల్లా అధికారులను ప్రత్యే కంగా అభినందించారు. అదేవిధంగా 25 పాఠశా లలకు ప్లే గ్రౌండ్స్ మం జూర య్యాయి. 25 పాఠశా లల్లో ఒక్కో పాఠశా లలకు రూ.5 లక్షలు వెచ్చించి మైదా నాలను అభి వృద్ధి చేశారు. పలు రకాల క్రీడా పరి కరాలను విద్యార్థులకు సమకూ ర్చారు .ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి కి రూ.9.14 కోట్ల పనులు ఫేజ్ 1 ఏ కింద ప్రభుత్వ పాఠశాలల్లో పలు రకాల అభి వృద్ధి పనులు చేపట్టారు. ప్రస్తుతం 24 కిచెన్ గార్డెన్లు, 15 ర్యాంప్స్ అండ్ హ్యాండ్ రెయిల్స్ వర్క్స్, 24 రేయిన్ హార్వెస్టింగ్ వర్క్స్, సోలార్ ప్యానల్స్ వర్క్స్, 18 బాలికల బాత్రూమ్స్ నిర్మాణలు సాగుతున్నాయి.. వీటితోపాటు రూ.23.10 లక్షల వ్యయంతో 8 పాఠశాలల్లో లైబ్రరీ రూమ్స్ 18.50 లక్షల వ్యయంతో కంప్యూటర్ రూమ్స్, రూ. 23.10 లక్షల వ్యయంతో 3 పాఠశాలల సైన్స్ ల్యాబ్స్ పనులు కొనసాగుతున్నాయి. మొత్తంగా 15 పనులను రూ.3.28 కోట్లతో చేపట్టారు. ఈ నెలాఖర లోపు పనులన్నీ పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రెండో విడత ప్రభుత్వం 8 పాఠశాల లను ఎంపిక చేసింది. ఇందుకు కాను కంప్యూటర్ రూమ్, లైబ్రరీ రూం సైన్స్ ల్యాబ్స్ కోసం రూ. 328.00 లక్షలు మంజూరు చేశారు. క్రీడా మైదా నాల అభివృద్ధి, క్రీడా పరికరాల కోసం ఒక్కో పాఠశాలకు రూ.లక్షలు చొప్పన ఇచ్చారు. రెండో విడత పనులు కూడా మొదలయ్యాయి. మరో రెండు నెలల్లో ఇవి పూర్తవుతాయని సమగ్ర శిక్ష ఆధికా రులు చెబుతున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పి ఎం శ్రీ అభివృద్ధి పనులు రాష్ట్రంలోనే అగ్రస్థానంలో జిల్లా నిలవడం తో సమగ్ర శిక్ష అధికారులు ఏపీసి డాక్టర్ పి దేవరాజు సీఎంఓ అబ్దుల్ మాలిక్ ను అభినందించారు

పీఎం శ్రీ పాఠశాల కెమిస్ట్రీ ల్యాబ్ నసనకోట రామగిరి మండలం.

కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద సహాయపడిన దాతలను సన్మానించిన జిల్లా ఎస్పి జగదీష్

జిల్లా పోలీసుశాఖకు అందచేసిన డ్రోన్ కెమెరాలు, సోలార్‌లైట్స్, ఎల్ఇడి డిస్ప్లే మహీంద్రా వాహనం

దాతలను సన్మానిస్తున్న జిల్లా ఎస్పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద జిల్లా పోలీసుశాఖకు దాదాపు కోటి రూపాయల విలువ చేసే డ్రోన్ కెమెరాలు, సి.సి. కెమెరాలు, సోలార్ లైట్స్, బాడీవోర్న్ కెమెరాలు, ఎల్ఇడి డిస్ప్లే మహీంద్రా బొలేరో వాహనాల ను వితరణ చేసిన దాతలను జిల్లా ఎస్పి జగదీష్ అభినందిస్తూ స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో చాలా మంచి దాతృత్వమున్న దాతలు వున్నారని పోలీసుకు శాఖకు దాదాపు కోటి రూపాయల విలువ చేసే డ్రోన్ కెమెరాలు, తదితరవి ప్రజాసే వకు చాలా ఉపయోగకరంగా వుంటాయన్నారు. ఇప్పటివరకు పలు రకాల పరికరాలు అందజేసిన వారిలో తాడిపత్రి కంపెనీ వారు 10.05 లక్షల విలువ చేసే 50 సోలార్ లైట్లు, మొబిస్ ఇండియా మాడ్యుల్ కంపెనీ వారు 33 లక్షల విలువ చేసే 300 అధునాతన సోలార్ బేస్డ్ సి.సి.కెమెరాలు, అర్జాస్ స్టీల్ కంపెనీ వారు 18.17 లక్షల విలువ చేసే 10 డ్రోన్ కెమెరాలు, సప్తగిరి క్యాంపర్ ప్రయివేట్ లిమిటెడ్ వారు 5 లక్షల విలువ చేసే 2 డ్రోన్, 7 బాడీవోర్న్ కెమెరాలను అందశారన్నారు. జిందాల్ స్టీల్ కంపెనీ వారు 10 లక్షలు విలువచేసే 6 డ్రోన్ కెమెరాలను అందచేశారని, అదానీ ఫౌండేషన్ వారు 19 లక్షలు విలువ చేసే ఎల్ఇడి డిస్ప్లే మహీంద్ర బొలేరో వెహికల్ వాహనాన్ని జిల్లా పోలీసుశాఖకు అందచేశారన్నారు. పోలీసుశాఖకు విరాళంగా అందచేసిన ఆయా యాజమాన్యాలను జిల్లా ఎస్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి డి.వి.రమణమూర్తి, మొబీస్ ఇండియా మాడ్యూల్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎస్ఆర్ ఇన్‌చార్జ్ అసిస్టెంట్ మేనేజర్ సింధుజ, అడిషనల్ మేనేజర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ శ్రీనివాస్, అర్జాస్ స్టీల్ పరిశ్రమ హెచ్ఆర్ ఉపాధ్యక్షుడు మ్యాక్సీ ఫెర్నాండెస్, ప్లాంట్ హెచ్ఆర్ హెడ్ రాజేష్‌రంజన్‌ఠాకూర్, అసిస్టెంట్ మేనేజర్ ఎక్స్టర్నల్ రిలేషన్స్ వెంకటేష్, అదాని సిమెంట్ సౌత్ 2 క్లస్టర్ సిఎంఒ అంకుర్ అగర్వాల్, క్లస్టర్ హెడ్ చిత్వాన్ బొహ్రా, చీప్ ప్లాంట్ మేనేజర్ పివి కృష్ణయ్యయాదవ్, హెడ్ మెయింటెనెన్స్ రవీందర్‌రెడ్డి, జిందాల్ సాయి లిమిటెడ్ ప్రెసిడెంట్ అండ్ యూనిట్ సౌమ్యజ్యోతిసర్కార్, మేనేజర్ కార్పోరేట్ అఫైర్స్ సుభాని, అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యూనిట్ సజేంద్రకుమార్, ఫంక్షన్ హెడ్ హెచ్ఆర్ రంగకుమార్, సిఎస్ఆర్ హెడ్ అడ్మిన్ అంజన్ ప్రకాష్, సప్తగిరి క్యాంపర్ లిమిటెడ్ మేనేజర్ హనీఫ్, సైబర్ సెల్ సిఐ షేక్‌జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులు సత్వరమే పూర్తి చేయండి జిల్లాకలెక్టర్ టి. ఎస్. చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహదా రులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబం ధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయనికి అందజేయాలని ఆదేశించారు. ప్యాకేజీ 2 క్రింద పెదబల్లి మరియు కప్పలబండ భూసేకరణకు సంబంధించి అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎలాంటి పెండింగ్లో లేకుండా సత్వరమే పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్‌లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసు కుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కదిరి బైపాస్ రోడ్డు పనులు త్వరితగతి నపూర్తి చేయాలని ఆదేశించారు. కూటగుళ్ల ఆర్ ఓ బి,716 జిబి గోరంట్ల కొత్తపల్లి, గోరంట్ల హిందూపురం ప్యాకేజీ నెంబర్ 42 పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎ ఐ పిడి బి అశోక్ కుమార్, కే మల్లికార్జునరావు, బి నాగరాజు, ఎల్ సుజాత, గిడ్డయ్య, చిలమత్తూరు డిటి, జగన్నాథ, ఓడిసి, బుక్కపట్నం, కదిరి తహశీల్దార్లులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్

లక్ష్య, ముస్కాన్, కాయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

లక్ష్య, ముస్కాన్, కయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బంది అందరికీ క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక అనంతపురం డిఎండిహెచ్ఓ కార్యాలయంలోని డిఎంఅండ్‌హెచ్ఓ ఛాంబర్‌లో డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్, ఇఇ ఏపిఎంఎస్ ఐడిసి, ఏడి డ్రగ్, జిల్లా నాణ్యత బృందం, ఆన్‌లైన్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఏరియా హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్లు, సిహెచ్‌సిలు, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లతో జిల్లా నాణ్యత హామీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో సరసమైన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడమే లక్ష్యంగా నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ ప్రోగ్రాంను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి క్వాలిటీ అస్సూరెన్స్ కమిటీ మీటింగ్ ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి గురువారం నిర్వహించాలన్నారు. ఎన్‌హెచ్ఎం హెచ్ఆర్ ఖాళీల జాబితా, జనరల్ సెక్షన్ ఖాళీల జాబితా నివేదికలు తయారు చేయాలన్నారు. అలాగే మెడికల్ సూపరింటెండెంట్లు, మెడికల్ ఆఫీసర్లకు ఓరియంటేషన్ ప్రోగ్రాంలో వచ్చే శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అనంత అభ్యాస్‌లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రుల పరికరాలు, సౌకర్యాలవారిగా ఫండ్ వినియోగం జరిగే విధంగా చూడాలన్నారు. వైద్యాధికారులు, సూపరింటెండెంట్లు, క్వాలిటీ కమిటీలు ఆరోగ్య సిబ్బంది అందరికీ అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణ ఇచ్చేందుకు ఒక నోడల్ అధికారిని నియమించాలని, జిల్లా నాణ్యత బృందానికి క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వాహన ఇతరత్రా సదుపాయాలను కల్పించాలన్నారు. జిల్లాలోని పామిడి, గుంతకల్లు ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా డిసిహెచ్ఎస్ దృష్టికి పంపడం జరిగిందని, కళ్యాణదుర్గం సంబంధించిన సమస్యను జనవరి 28న పంపడం జరిగిందని, గుంతకల్లు సంబంధించి అంబులెన్స్ విషయంలో సమస్య వుందని వాటిపై కూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులపై మండిపడ్డారు. అనంతరం ఐఎస్ఓ గుర్తింపు పొందిన డిఎంహెచ్ఓ కార్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికేట్ గుర్తింపు లభించడంతో గ్లోబల్ మేనేజ్‌మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ సంస్థకు అందించిన సర్టిఫికెట్‌ను డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఈబి.దేవికి జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, జిజిహెచ్ఎస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున, ఏపి ఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా నాణ్యత బృందం అధికారులు స్టీఫెన్, శైలజ, మెడికల్ అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

సర్టిఫికెట్‌ను డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఈబి.దేవికి అందచేస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

మెడికల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్

బఫర్ తో సంబంధం లేకుండా రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా చేయాలి

2జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

అనంతపురం, ఏప్రిల్ 3, (ప్రభాతవార్త బ్యూరో)

బఫర్ తో సంబంధం లేకుండా రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా చేయాలని అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలకు సంబంధించిన పౌరసరఫరాల శాఖ అధికారులతో ఆమె అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్ఓలు, డిఎంలు, 6మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, సిఎస్డిటిలు పలువురు రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్య ల గురించి చర్చించారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో బఫర్ పెండింగ్లో ఉంచడం వల్ల ఆ ప్రభావం ప్రస్తుతం ఉన్న రేషన్ డీలర్ల పై పడుతోందని.. ఇటీవల డీలర్లు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి నెలా బఫర్‌స్టాకుతో రేషన్ బియ్యం తక్కువ క్వింటాళ్లు సరఫరా చేస్తున్నారని, ఇలాగైతే ప్రజలకు ఎలా పంపిణీ చేసేదని వాపోయారు. ప్రతినెలా రేషన్ బియ్యంలో స్టాకు తక్కువగా వస్తున్నాయని, ప్రతి బస్తా మీద నాలుగు నుంచి ఐదు కేజీలకు పైగా తక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే సునీత కు వివరించారు ఇదే అంశాలను అధికారులతో ఆమె చర్చించారు. బఫర్ తో సంబంధం లేకుండా రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా చేయాలన్నారు మీరు బియ్యం తక్కువ ఇస్తే డీలర్లు కూడా లబ్ధిదారులకు అందించలేరని అంతిమంగా అది ప్రజలపై ప్రభావం పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. స్టాక్ పాయింట్లలో తూకాలు కచ్చితంగా ఉండాలని ఎవరైనా మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎండియు వాహనదారులకు ప్రతినెల డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ ఇంటింటికి రేషన్ సరఫరా చేయకపోవడం వంటి అంశాల గురించి కూడా చర్చించారు. ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉండటంతో తాము ఉన్నతాధికారులకు పౌరసరఫరాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు వస్తాయని, అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఇప్పటి వరకు ఈ.కే.వై.సి చేయించుకోని రేషన్ కార్డుదారులు